గ్రామాలు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ,జెడ్పీటీసీ



మిడ్జిల్ : గ్రామాలు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని కాలనీలను సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులను విడుదలవారీగా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారతో ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నామని ఎంపీపీ బరిగల సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శుక్రవారం మండలంలోని వాడియాల గ్రామంలో సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులతో కలిసి ఎంపిపి నిధులతోమంజూరు అయిన 2 లక్షల రూపాయల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. రాజకీయాలకతీతంగా గ్రామాలలో పనులు చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధి చెందలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామంలో పారిశుభ్రత లోపించకుండా ప్రతి గ్రామానికి ట్రాక్టర్ గ్రామపంచాయతీ వర్కర్లను ఏర్పాటు చేశారని గ్రామంలో ఉన్న ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు చేపడుతుందని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు కుమార్, వార్డు మెంబర్, సుకుమార్ బిఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు ఆనెగళ్ళ వెంకటయ్య, మంగలి నర్సింహ,జంగయ్య, కృష్ణయ్య,సత్యనారాయణ వెంకటయ్య గౌడ్, ఉమర్ జనార్దన్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

1

శనివారం 19 ఆగస్టు 2023



గృహలక్ష్మి పథకం ఫీల్డ్ వెరిఫికేషన్

నవతెలంగాణ -మహమ్మదాబాద్



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మ కంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం కింద ఇల్లు లేని వారు నమోదు చేసుకున్న వారి డాక్యుమెంట్స్ ఫీల్డ్ వెరిఫికేషన్ శుక్రవారం మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో అధికారులు లబ్దిదారునికి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం, లబ్దిదారునికి ఇల్లు ఉన్నదా లేదా,నిజమైన గృహ లక్ష్మీ పథకానికి ఎవరు అర్హులని విచారణ చేశారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రవి ప్రకాష్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి హాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, గ్రామస్తులు కోట్ల రాములు, చౌదరి చిన్న బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ముసలం

మరో
మూడు నెలల్లో రాష్ట్ర ఎన్నికలు జరగనుండగా
నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల ఎవరి బలం ఎంతో
తెలుసుకోవడానికి ఇప్పటికే మూడు సార్లు సర్వే చేయించారు. సర్వేలన్నీ ఏకపక్షంగా
వచ్చాయి. మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉంటున్న నాయకులకు ప్రజాదరణ లేదని నివేదికలు
రావడంతో పాత నాయకులు షాక్‌కు గురవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో నాయకుల మధ్య
విబేదాలు పరిష్కారం కాకపోతే కాంగ్రెస్ పార్టీ మునిగే అవకాశాలున్నాయని
పలువురు అంటున్నారు.

- కొల్లాపూర్, జడ్చర్ల, కల్వకుర్తి, వనపర్తి, గద్వాలలో అసమ్మతి రాగం
- మాజీమంత్రి నాగం ఆగ్రహం
- కాంగ్రెస్‌ను బతికించుకున్న వారికే టికెట్టు ఇవ్వాలంటూ.. పట్టు
- తలలు పట్టుకుంటున్న అదిష్టానం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ నుంచి టికెట్ ఆశిస్తున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అదిష్టానంపై ఫైర్ అవుతున్నారు. ఏళ్లతరబడి పార్టీని నిలబెట్టిన సీనియర్లను కాదని వారం రోజుల క్రితం పార్టీలోకి వచ్చిన వారికి అవకాశం ఎలా ఇస్తారని ఆయన ఫైర్ అవుతున్నారు.కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిని నేనే కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీగా గెలిపించాను. ఆతర్వాత ఆయన బీఆర్‌ఎస్‌లోకి వెళ్లి పోయారు. ఇప్పుడు ఆయన కుమారుడు కాంగ్రెస్‌లో చేరి టికెట్ ఆశిస్తున్నాడు. కాంగ్రెస్ నుంచి తిరిగి బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకోడనే గ్యారంటి ఏమిటని ఆయన ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఆగ్రహం వక్తం చేస్తున్నారు. ఇటీవల పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఆయనకు కొల్లాపూర్, నాగర్‌కర్నూల్‌తో పాటు ఐదు టికెట్లు ఇవ్వాలంటు. ఆయన అంత పెద్దనాయకుడు ఎప్పుడయ్యాడో తెలియదని విమర్శలు గుప్పిస్తున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒక అచ్చంపేట తప్ప మూడు నియోజకవర్గాలలోనూ...అంతర కలహాలు ఉన్నాయి. కొల్లాపూర్‌లో జూపల్లి కృష్ణారావు, జగదీశ్వరరావుల మధ్య పోటినెలకొన్నది.కల్వకుర్తిలో మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, ప్రముఖ ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవెందర్‌రెడ్డిలు పోటీ పడుతున్నారు. ఇక్కడ గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వంశీచంద్‌రెడ్డి గాకుండా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అవకాశం ఇస్తే.. గెలుపు సునాయసం అంటున్నారు. నియోజకవర్గ ప్రజలు. ఇక జడ్చర్లలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, అనిరుద్‌రెడ్డిలు పోటీ పడుతున్నారు. ఎవరికి వారే ప్రచారం చేస్తున్నారు. అత్యధికంగా బీసీలు ఉన్న జడ్చర్లలో ఎర్ర శేఖర్‌కు అవకాశం ఇస్తే... విజయవకాశాలున్నాయని ఓటర్లు విశ్వ సిస్తున్నారు. ఇక మహబూబ్‌నగర్‌లో ఒబేదుల్లా కోత్వాల్, సంజీవ్‌ముధిరాజ్‌లున్నారు. గతంలో కోత్వాల్ పోటీ చేసి ఓడిపోయారు. ఇక్కడ సంజీవ్ ముదిరాజ్ ప్రజల మధ్యన ఉంటూ.. సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారు. ఇక వనపర్తిలో మాజీ మంత్రి చిన్నారెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి, శివసేనారెడ్డిలు పోటీ పడుతున్నారు. గద్వాలలోనూ.. డీసీసీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య పోటీ పడే అవకాశాలున్నాయి. ఐక్యతతో ఉంటే కాంగ్రెస్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా పాత కొత్త నాయకుల మధ్య ఉన్న విభేదాలు లేకుండా కలిసి కట్టుగా పనిచేస్తేనే విజయం వరిస్తుందని తెలిపారు. అయితే ఇటీవల ప్రజాధరణ కల్గిన నాయకులు పార్టీలోకి వస్తుండటం వారికి తగిన ప్రాధాన్యత ఇస్తే... బీఆర్‌ఎస్‌ను కట్టడి చేయవచ్చని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

'పీయూ ప్రైమరీ హెల్త్ సెంటర్లో వసతులు కల్పించండి '



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పాలమూరు విశ్వవిద్యాలయంలో ఉన్న ప్రమరి హెల్త్ సెంటర్ లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఓఎస్ డి మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీ లో ప్రైమరీ హెల్త్ సెంటర్లో మౌలిక వసతులు కల్పించి, పర్మనెంట్ డాక్టర్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ లాల్లో హెల్త్ సెంటర్లో సరైన మెడిసిన్ అందుబాటులో ఉంచాలని, ప్రత్యేక అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండాలని వారు అన్నారు. రాత్రి సమయంలో విద్యార్థులకు ఏదైనా సమస్య వచ్చినపుడు చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు తాయప్ప విద్యార్థులు నరేష్ శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

' కిష్టారెడ్డి సేవలు మరువలేనివి '



నవతెలంగాణ- మిడ్జిల్

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నీతిగా నిజాయితీగా ఎలాంటి అవనీతి లేకుండా పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడుమ కిష్టారెడ్డికి దక్కిందని, ఆయన సేవలు ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు ఇప్పుడు కూడా మర్చిపోలేరని మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని, భీమయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్, మల్లికార్జున్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా గ్రామాలు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మిడ్జిల్ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. విద్యుత్ కోసం పాలమూరు వరకు పాదయాత్ర చేసిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ మహమ్మద్ గౌస్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బాలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, వెంకటయ్య, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, దోనూరు జంగయ్య ,మల్లేష్, ఆదాం, శ్రీశైలం, పర్వతాలు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువు అబ్బకనే గొంతు కోసుకున్న విద్యార్థిని


- ప్రిన్సిపల్ స్వర్ణలత వెల్లడి

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో గురువారం ఉదయం చదువు అబ్బకనే గొంతు కోసుకున్న విద్యార్థిని ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణాల తను జరిగిన సంఘటనపై విచారణ చేయగా గత కొన్ని రోజులుగా అమ్మాయి కొత్తపల్లి సునీత పదో తరగతి చదువుతున్న విద్యార్థిని తోటి విద్యార్థులతో కలవకుండా డిప్రెషన్ కు లోనై ఉంటున్నట్లు ఆమె తెలిపారు. గత వారం క్రితం సునిత తల్లి పాఠశాలను సందర్శించి నువ్వు బాగా చదువుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. కానీ అమ్మాయి సునీత చ దువుపై ఆసక్తి లేకపోవడం వల్ల రాత్రిలో సరిగా నిద్రలేక ఒంటరిగా ఉంటున్నదని తెలిపారు. గురువారం ఉదయం బాత్రూంలో స్నానానికి వెళ్లి గొంతు కోసుకున్నట్లు వివరించారు. అమ్మాయి కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతకగా బాత్రూంలో డోర్ గడియ పెట్టి ఉందని దానిని పగలగొట్టి చూడగా అమ్మాయి గొంతు కోసుకున్నట్లు తెలిపారు. వెంటనే ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు. తరువాత హైదరాబాదు గాంధీ హాస్పిటల్ కు తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం అమ్మాయి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపారు

బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్



హన్వాడ మండల కేంద్రంలో ఉన్న బీసీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గొంతు కోసుకోవడంపై సమగ్ర విచారణ జరిపించి కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు గురుకుల పాఠశాలలకు వెళ్లి విద్యార్థులతో మరియు అక్కడున్న పరిసర ప్రాంతాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించకుండా, సరైన భోజనం పెట్టకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకుడు శ్రీనాథ్ ,నందు, ఈశ్వర్, మణికంఠ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజల పాట గద్దర్ సంస్మరణ సభ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజల పాట గద్దర్, ప్రజాస్వామిక మేధావి సమస్మరణ సభను జయప్రదం చెయ్యాలని టిఎస్ టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ ఒక ప్రకటనలో కోరారు. గద్దర్, జహీరుద్దీన్ ల సమస్మరణ సభ శనివారం 2 గంటలకు స్థానిక పద్మావతి కాలనీలోని హెచ్ కే జి ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు కార్మికులు మహిళలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ గ , ప్రొఫెసర్ అన్వర్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు. ప్రజల పాటగా గద్దర్ అనేక ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొన్న అనుభవం ఉన్న కళాకారుడు అని వారు తెలిపారు . సీయాషత్ ఉర్దూ పత్రిక ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ లౌకికవాద ప్రజాస్వామిక విలువల కొరకు నిరంతరం పాటు పడ్డారని వారు తెలిపారు. వీరి సమస్మరణ సభ జరుపుకోవాలంటే సమాజంలోని దోపిడీ పీడన, వివక్షత, మత మైనార్టీలపై దాడుల్ని, మతోన్మాదాన్ని ప్రతిఘటించడానికి పూనుకోవడమే అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సభలో పాలమూరు అధ్యయన వేదిక, ఎమ్మార్పిఎస్ , కేవీఎస్ పి ఎస్, కే ఎస్ పి ఎస్ మహబూబ్ నగర్, చైతన్య మహిళా సంఘం, డిటిఎఫ్ తదితర సంఘాలు సంయుక్తంగా గద్దర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ స్మారక సమితిగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన, నియంతృత్వ వైఖరి కొనసాగుతుందని తెలిపారు. ఈ లోటు తీర్చడమే వాళ్లకు నిజమైన నివాళులన్నారు.వారి సమస్మ రణ సందర్భంగా ప్రజాస్వామిక లౌకికవాద ఉద్యమాలకు ఊపిరిల్లు పోస్తామని సపతం చేయుటకు మీరందరూ సకాలంలో రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు రద్దు సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి డిమాండ్ చేశారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల రైతు సంఘం కార్యకర్తలకు నాయకులకు తెలకపల్లి మండల కేంద్రంలో రెండు రోజుల శిక్షణ తరగతుల్లో శుక్రవారం రోజు ఆయన పాల్గొని రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు వాటిలో రైతు రంగం జోక్యం అనే అంశంపై క్లాసు బోధించారు అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పి జంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకమైన రైతు చట్టాలు తీసుకువస్తే సంవత్సరం పాటుగా ఢిల్లీ చుట్టుపక్కల పోరాటం చేసి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే విధంగా పోరాటం చేశారు అదే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల నాయకులకు రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలు విద్యుత్తు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని పోరాటంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర మంత్రి కుమార్ పై చర్యలు తీసుకోవాలని, ఢిల్లీ చుట్టుపక్కల పంట వ్యర్థాలు తగలబెట్టే సందర్భంగా నమోదు చేసిన క్రిమినల్ కేసులు అన్నిటిని ఉపసంహరించుకోవాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు చివరి ఆయకట్టు వరకు కూడా మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే భవిష్యత్తులో నాగర్ కర్నూల్ జిల్లాలో అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు సంఘాలను కలుపుకొని రైతాంగ పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన పిలుపుచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు దేశీయ నాయక్ ,సహాయ కార్యదర్శి నాగరాజుగౌడ్ ,కోశాధికారి పి శివశంకర్ ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి మాలిక్ ,సీనియర్ నాయకులు విజయ్ గౌడ్, చింతల నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు

ఏఎన్ఎంస్ ను రెగ్యులరైజ్ చేయండి

- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



మహబూబ్ నగర్ : ఆరోగ్య శాఖలో 25 సంవత్స రాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎం తక్షణమే క్రమబద్ధీకరణ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయం నుండి నిరసన ప్రదర్శన చేసి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమం ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల ఎత్తులో అంబేద్కర్ విగ్రహం పెట్టిందని .అంబేద్కర్ చెప్పిన సామాజిక న్యాయం ఆయన ఆశయాలను. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ప్రైవేటీకరణ, కాంట్రాక్టు సిస్టన్ని రద్దు చేస్తానన్న సీఎం కేసీఆర్ చెప్పిన మాట మరిచారనే వారు గుర్తు చేశారు. అనంతరం సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయవర్ధన్‌రాజు , కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు, సిఐటియు టౌన్ నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ గత 20 25 ఏళ్లుగా ఏ ఎన్ ఎం ఎస్ గా పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల అందరిని యధా విధిగా పర్మినెంట్ చేయాలని వారి డిమాండ్ చేశారు. ఇందులో యూనియన్ నాయకులు శ్రీమతి నేహా ,వాసవి ,మంజుల, శ్రీలత, ఎస్తేరు రాణి అనిత ,స్వప్న ,ఆనంద్ బేబీ ,సునీత,బుజ్జమ్మ,సుగుణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : 2014లో ఆరోగ్యశాఖలోకి కాంటాక్ట్ బేసిక్ పై తీసుకున్న రెండవ ఏఎన్ఎం లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం టిటిడి కళ్యాణ మండపం ముందు జరుగుతున్న సమ్మె శిబిరంలో ఆమె పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జయమ్మ , గిరిజ, అన్నపూర్ణ పద్మ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ -గండీడ్



ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకం కోసం వచ్చిన దరఖాస్తులను శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో పంచాయతీ కార్య దర్శులు పరిశీలించి,వారి వివరా లను సేకరిస్తున్నారు. సాలార్ నగర్ గ్రామంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు.దరఖాస్తులను పరిశీలించి పరిగిఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి సహకారంతో అర్హులందరికీ మంజూరు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు,పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళ్లు

- పరిమిత వనరులతో అనుకున్నది సాధించిన సర్దార్
- జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పరిమిత వనరులతో అనుకున్నది సాధించిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనిజిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. పట్టుదలతో దేనినైనా సాధించేందుకు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనంలోని ఎన్ఐసి సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుదలతో దేనినైనా సాధించేందుకు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. అందుబాటులో ఉన్న కొంత మందిని ఒక బృందంగా ఏర్పాటు చేసుకొని పేదవాళ్లను ఇబ్బంది పెడుతున్న వారితో పోరాటం చేసి వారి దురాగతాలను తిప్పి కొట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని రాష్ట్ర ఉత్సవంలా నిర్వహించుకుంటున్నామని, అందులో భాగంగానే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఖిల్లా షాపూర్ లో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆనాడు కొందరు పేదవాళ్లపై దురాగతాలకు ఓడి గట్టగా వాటిని తిప్పి కొట్టేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకొని వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందని, అంతేకాక ఎన్నో కోటలను జయించిన చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఉందని చరిత్ర ద్వారా తెలుస్తున్నదని అన్నారు. తనకున్న పరిమిత ఓనరుల ద్వారా ఏదైనా సాధించగలమని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరూపించారని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారని కలెక్టర్ వెల్లడించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, డి ఆర్ డి ఓ యాదయ్య, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిర ,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



బాలానగర్ : విప్లవవీరుడు మొగల్ సామ్రాజ్యంపై ఘన విజయం సాధించిన వీరుడు ఏడు నెలలు గోల్కొండ నేలిన మన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి వేడుకలు శుక్రవారం బాలానగర్ మండల బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. బాలనగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బత్తుల వెంకట్ రాములు గౌడ్. మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు. వైసీపీ వెంకట్ చారి. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని జగన్ నాయక్ .స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి .టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి .టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గుడిసెల బాలయ్య. నేర్లపల్లి ఎంపిటిసి లింగ నాయక్. తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్ రామ్. నాయక్ కేతిరెడ్డిపల్లి సర్పంచ్ భాస్కర్ నాయక్. చిన్నదేవలి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. బాలనగర్ గణేష్ గౌడ్. పెద్దరే వెళ్లి స్వామి గౌడ్. యాదయ్య గౌడ్ .యువత అధ్యక్షులు ప్రకాష్ నేర్లపల్లి నారాయణ గౌడ్ .కొట్టుకుంటా ఉప సర్పంచ్ శీను నాయక్ .రతన్ నాయక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ : మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతిని గౌడ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బోర్ కృష్ణయ్య ఘనంగా నిర్వహించారు.అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, జమీందారుల,మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాలు కాపాడిన వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ కస్లాపూర్ మాజీ ఎంపీటీసీ ఆశన్న అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య వెన్నచెడ్ దశరథ్, రిటైర్డ్ జిహెచ్ఎం భీమయ్య యువ నాయకులు జోగు కృష్ణయ్య భగవంతు గౌడ్ మహేందర్,మహమ్మదాబాద్ బాలయ్య ఎర్రవాపని అంజిలయ్య, చెక్క నర్సింలు, గుముడాల ఆంజనేయులు, తువ్వాగడ్డ తండా కోట్యా నాయక్, కొడంగల్ మల్కాప్ప,ఖసీం, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం

- ఇచ్చిన హామీలు అమలు చేయనందుకేనా... దశాబ్ధిఉత్సవాలు
- జడ్చర్ల ఎమ్మెల్యేగా గెలుపు ఖాయం
- జడ్చర్ల టీపీసీసీ ప్రధాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుద్‌రెడ్డి



తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైయ్యింది. దళితులకు మూడు ఎకరాల సాగు భూమి, ఫించన్లు, డబల్‌బెడ్ రూములు ఇస్తామని ఇవ్వనందుకేనా...తెలంగాణలో మీరు దశాబ్ధి ఉత్సవాలు జరుపుకునేది. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. ఈసారి జడ్చర్లలో కాంగ్రెస్ అభ్యర్థిగా నేను గెలవడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుద్‌రెడ్డి దీమా చేశారు. శుక్రవారం ఆయన నవతెలంగాణ 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి బృందంతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతెలంగాణ : మీ విద్యాభ్యాసం, కుటుంబ నేపథ్యం చెప్పండి ?

అనిరుద్‌రెడ్డి: మేము దేశ ముఖులం. మా పరిధిలో 40 గ్రామలు ఉండేవి. మా వృత్తి వ్యవ సాయంతో పాటు రాజకీయ నేపథ్యం కల్గి ఉంది. మా అమ్మ శశికళ రెడ్డి సర్పంచుగా పనిచేస్తున్నారు. నాన్న దిలీప్‌రెడ్డి, నేను పదివరకు బేగంపేట పబ్లిక్ స్కూల్‌లో చదివాను. ఇంటర్ నలంద జూనియర్ కళాశాల ఓంగోల్‌లో నూర్ కళాశాలలో ఇంజనీరింగ్ పూర్తి చేశాను. ఐదు ఏళ్ల పాటు ఉద్యోగం చేశాను. తర్వాత నేను వ్యాపారంతో పాటు రాజకీయాలలో స్థిర పడాలనుకున్నాను.

నవతెలంగాణ : ఈసారి జడ్చర్లలో మీ రాజకీయ భవిష్యత్ ?

అనిరుధ్ : కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తోంది.బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలలో ఏఒక్కటి అమలు చేయలేదు. నేను గత ఆరు ఏళ్లగా జడ్చర్లలో ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తున్నాను. ఈసారి జడ్చర్ల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవడం ఖాయం.

నవతెలంగాణ :తెలంగాణ దశాబ్ధిఉత్సవాలు జరుపుకుంటున్నారు కదా దీనిపై మీ అభిప్రాయం ఏమిటి ?

అనిరుధ్ : నిజమే తెలంగాణ వచ్చి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలు జరుపకుంటున్నారు. కాని ఇన్నేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ సాధించేదేమిటి ? దళితులకు మూడు ఎకరాల సాగు భూమి ఇస్తామని ఇవ్వనందుకా... ఫించన్లు, దళిత బందు, బీసీ, మైనార్టీబందు డబల్‌బెడ్ రూములు ఇవ్వనందుకా ఉత్సవాలు జరుపుకునేది. ఎందులో విజయం సాధించారో బీఆర్‌ఎస్ నాయకులే చెప్పాలి.

నవ : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేశామని చెబుతున్నారు కదా ?

అనిరుధ్ : తెలంగాణలో ఏమి చేశారో వచ్చే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు. ముఖ్యంగా నిరుద్యోగుల కోసం 10 ఏళ్ల కాలంలో ఒక డీఎస్సీ మాత్రమే వేశారు. రెండోది నోటిఫికేషన్ రాలేదు. ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వేసి కోర్టుల ద్వారా నిలిచేలా చేస్తున్నారు. నాయకులు మాత్రం ఒక్కోకరు వేయ్యి ఎకరాలు అక్రంగా కబ్జాలు చేశారు. జడ్చర్ల ప్రభుత్వ భూములన్నీ హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. నల్లమట్టి, ఇసుక రవాణాతో కోట్లు సంపాదించారు. అదే డబ్బులతో ఓట్లను కొని ఎన్నికల్లో గెలవాలనే ఎత్తుగడలో పాలకులు ఉన్నారు. ముఖ్యంగా దేవాలయ భూములను సైతం వదలడం లేదు.

నవ : మీర ఎమ్మెల్యేగా వస్తే.. ఎటువంటి చర్యలు తీసుకుంటారు.


అనిరుధ్ : నేను ఎమ్మెల్యేగా అయిన తర్వాత అక్రమంగా కబ్జాలకు పాల్పడిన వారి నుండి భూములను స్వాధీనం చేసేలా చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా దేవాలయ భూములన్నీ దేవునికే చెందేలా ప్రత్యేక విధానాన్ని తీసుకొస్తాం. అవినీతి పరులను రోడ్డుపై నిలబెడతాం. అక్రమార్కులు జైళ్లలో ఉండాలి.

నవ : మీ అభిరుచులు ఏమిటి ?

అనిరుధ్: నాకు ఇష్టమైన ప్రాంతం మా ఊరు రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడ. తినేది మాంసాహారం.చిన్నతనంలో సీనిమాలు చూసేవాడిని. ఎరుపు రంగు మహాఇష్టం.

నవ : మీరు ప్రజలకు ఇచ్చే సూచనలు ?

అనిరుధ్ : తెలంగాణ వచ్చిన తర్వాత అవినీతి పరులే రాజ్యమేలుతున్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ సోనియమ్మను మరిచారు. రాజకీయంగా నష్టపోయినా.. ఆత్మబలిదానాలకు చలించిన సోనియా తెలంగాణను ఇచ్చింది.





' సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను సాధించాలి '



వనపర్తి : బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సర్వాయి పాపన్న 373వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా అధికారులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

యువకులు స్వశక్తితో ఎదగాలి: అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



వనపర్తి : యువకులు స్వశక్తితో ఎదగాలని, ఎలక్షన్ల టైంలో మాత్రమే రాజకీయాలకు వెళ్లాలని మాజీ కౌన్సిలర్, ఐక్య వేదికల అధ్యక్షులు సతీష్ యాదవ్ సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్ లోని అపోలో ఫార్మసీ పక్క సందులో వెన్నెల మిల్క్ సెంటర్ నాలుగవ బ్రాంచ్‌ను అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ప్రారంభించారు. సతీష్ యాదవ్ మాట్లాడుతూ కొందరు నిరుద్యోగులు ఐక్యంగా పనిచేస్తూ కొన్ని బ్రాంచ్‌లు ప్రారంభిస్తూ, అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, సమాజ్ వాది పార్టీ అధ్యక్షులు జానంపేట రాములు, సిపిఐ కార్యదర్శి రమేష్, టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ షఫీ, వైఎస్ఆర్ టీపీ జిల్లా యువత అధ్యక్షుడు బొడ్డుపల్లి సతీష్, టీడీపీ నాయకులు ఖాదర్, వెన్నెల కేంద్రం అధిపతి భాస్కర్, శ్రీకాంత్, సురేష్, కాంగ్రెస్ యువ నాయకుడు తైలం హరీష్, షాపు ఓనర్ బంధువులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో విద్యా రాజధానిగా వనపర్తి : మంత్రి





వనపర్తి : భవిష్యత్‌లో విద్యా రాజధానిగా వనపర్తిని తీర్చిదిద్దుతాననిరాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడి అన్నారు. వనపర్తి లక్ష్మీ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన విద్యార్థి ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ కవి కోయి కోటేశ్వర్ రావు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అన్ని విద్యాలయాల ఏర్పాటుకు కషి చేస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్, మత్స్య, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు తెలంగాణలో ఉన్న మెడికల్ కళాశాలలు కేవలం అయి దన్నారు. అందులో మూడు హైదరాబాద్ రాష్ట్రంలో ఏర్పాటు చేసినవన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసినవి కేవలం రెండు మాత్రమేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పుడు జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్తగా ఆరు లక్షల పైచిలుకు ఐటీ ఉద్యోగాలు ప్రత్యక్షంగా వచ్చాయన్నారు. తెలంగాణలోని పారదర్శక పారిశ్రామిక విధానం మూలంగానే ఇది సాధ్యం అయ్యిందన్నారు. భవిష్యత్‌లో ఎవరూ ఊహించని కళాశాలలను వనపర్తిలో ఏర్పాటుచేయిస్తామన్నారు. పేద విద్యార్థులకు అవసరమైన ప్రతి కోర్సు వనపర్తిలో ఏర్పాటు చేయించాలన్న పట్టుదలతో పనిచేస్తున్నామన్నారు. అమెరికా అధ్యక్షులుగా ఎన్నికయిన వారు అత్యధికులు హార్వర్డ్ యూనివర్శిటీలో చదువుకున్నవారేనన్నారు. ఒకప్పుడు చదువుకోవడానికి ఎలాంటి వసతులు ఉండేవి కావని, తెలంగాణలో ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థులు, యువత ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత స్థానాలలో నిలబడాలన్నారు. ఎంచుకునే లక్ష్యం గొప్పగా ఉండాలని, దానికి అనుగుణంగా పట్టుదలగా పనిచేస్తూ ముందుకుపోవాలని మంత్రి సూచించారు. సాధించాల్సిన దానికి పేదరికం అడ్డుకాదని, దానికి అంబేద్కర్ మహాశయుడే నిదర్శనమని, పట్టుదల ఉంటే కానిది లేదని మంత్రి చెప్పారు. తెలంగాణ తెచ్చుకున్నది యువత, విద్యార్థుల కోసమేనన్నారు. ఒకప్పుడు ప్రతి నెలా సర్కారు ఇచ్చే కంట్రోలు బియ్యం కోసం ఎదురుచూసిన దుస్థితిని ఉండేదన్నారు. ఇక్కడ ఉన్న భూములకు నీళ్లివ్వకుండా ఎండబెట్టి ఎక్కడో పండిన బియ్యాన్ని తీసుకొచ్చి ఇక్కడ ఇచ్చేదన్నారు. వాటినే మహాప్రసాదం అనుకుని కంట్రోలు బియ్యం తిని బతికామన్నారు. ఇప్పుడు తెలంగాణ వచ్చిన పదేళ్లకు ఇలా పేజీ తిరగేస్తే గత యాసంగి సీజన్‌లో దేశమంతా 94 లక్షల ఎకరాలలో వరి సాగయిందన్నారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో 56.40 లక్షల ఎకరాలలో వరి సాగు చేశారన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఏటా 2.70 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందన్నారు. ప్రభుత్వం రైతుబంధు కింద పెట్టుబడి ఇచ్చి, ఉచిత కరంటు ఇచ్చి, సాగునీళ్ల ఇచ్చి, పండిన పంట కొనడం, రైతుల శ్రమమూలంగా తెలంగాణ ఈ స్థాయికి చేరుకున్నదన్నారు. పంటలు పండడం మూలంగా ఒక రైతు మాత్రమే బాగుపడడని, రైతుకూలీలు, వ్యవసాయ అనుబంధ రంగాల మీద ఆధారపడి బతికే అన్నిరంగాల వారు బాగుపడతారని మంత్రి తెలిపారు. పొట్టచేతబట్టుకుని బతుకుదెరువు కోసం ఎక్కడికో వెళ్లాల్సిన పరిస్థితి లేదు.. ఎవరికి చేతనయినంత పని వారు చేసుకుని హాయిగా జీవనం వెళ్లదీయవచ్చున్నారు. వ్యవసాయ రంగం బలోపేతం చేయడం మూ లంగా ఆరంగంలో ఉపయోగించే ఎరువులు, యంత్రాలు, ఇంధన పరిశ్రమలు, అక్కడ పండే పంటలు, ఆ పంటల కోసం ఏర్పాటు చేసే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వంటి వాటి ద్వారా లక్షల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. తెలంగాణలో కూలీలు దొరక్క దేశంలోని 14 రాష్ట్రాల నుండి కూలీలు వచ్చి వ్యవసాయ, పారిశ్రామిక మరియు ఇతర రంగాలలో పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఇప్పుడు తెలంగాణ వాసులకే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఉపాధినిచ్చే ప్రాంతంగా ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త వంగూరి ప్రమోద్ రెడ్డి, సీనియర్ సమన్వయకర్త రాములు యాదవ్, బీఆర్ఎస్ విద్యార్థి నేత మారెడ్డి నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి భాగ్యరాజ్, జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, విద్యార్థి నేతలు శ్రవణ్ కుమార్, గిరి, గంగప్రసాద్, గంధం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి సమ్మేళనంలో భాగంగా విద్యార్థులకు పలు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి నగదు బహుమతులు అందజేశారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి





నవతెలంగాణ- వనపర్తి రూరల్

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మర్రికుంట నుండి ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండ్ రాజు చెక్ అంబేద్కర్ నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గణపురం కృష్ణ, వనపర్తి అసెంబ్లీ ఇంచార్జి నా గన మోని చెన్నా రాములు, వీరపాగ శ్యామ్ కావలి గోపాల్, చిన్నయ్య బుక్కలయ్య ఆంజనేయులు రామలక్ష్మమ్మ ఆర్లమ్మ ప్రసాద్ ఉన్నారు.

పెబ్బేరు :బహుజన పాలకుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆగస్టు 18 న పెబ్బేరు మండల కేంద్రంలో373 వ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మదనాపురం : .మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో గౌడ సంఘం మండల అధ్యక్షులు అక్కల మహదేవన్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. మాట్లాడారు..అదేవిదంగా తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్ అధ్వర్యంలో జయంతి వేడుకలను చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్,నాయకులు వెంకట్ నారాయణ,రవీందర్ రెడ్డి,గోపిస్వామి, రాములు గౌడ్,నరసింహ గౌడ్,స్వామి గౌడ్, సురేందర్ గౌడ్, డీలర్ వెంకట్రాములు, వెంకటన్న, కృష్ణ,రాందాస్ ఆయా గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌడ్ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , నరసింహ గౌడ్, తిరుపతన్న గౌడ్, కానపల్లి శేఖర్ గౌడ్, ఆనంద్ గౌడ్, వెంకటన్న గౌడ్, చక్రవర్తి గౌడ్, దేవి గౌడ్, రాఘవేంద్ర గౌడ్, జనార్దన్ గౌడ్, హరీష్ గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు సంగినేనిపల్లి పలు గ్రామాల్లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు .సందర్భంగా మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కథలప్ప, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, సంగినేనిపల్లిలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, కల్లుగీతా కార్మిక సంఘం నాయకులు సుధాకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ ఐ , కురుమూర్తి గ్రామస్తులు బసవరాజు గౌడ్ ,కరుణాకర్ రెడ్డి, వెంకన్న గౌడ్ ,రామన్ గౌడ్, వెంకటేశ్వర గౌడ్, గుంట్రాతి వెంకటయ్య గౌడ్, వంశి గౌడ్, సుధాకర్ గౌడ్ ,కృష్ణ గౌడ్, పాము నాగులు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ నందు శుక్రవారం ఉమ్మడి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, ఎం శ్రీధర్ గౌడ్ ,ఎం అనిల్ కుమార్ గౌడ్ ,తిరుపతయ్య గౌడ్ ,వెంకటేష్ ,ఆనంద్, చంద్రన్న ,రాములు ,బాలరాజు, సత్య నారాయణ,నరసింహులు, సురేందర్ ,మహేందర్, వెంకటన్న ,చందు గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాయమాటలు నమ్మొద్దు

- రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి : రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెబుతూ కాలం వెల్లదీస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలను నమ్మొద్దనిమాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 18,19, 20, 21 వార్డుల్లో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీరల చందర్ ఆధ్వర్యంలో శుక్రవారం వార్డు కమిటీలను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి అభిలాష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తోందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మాయమాటలు చెప్పి, చేయలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఇవ్వలేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని సీఎం మోసం చేసిండని, అరుదులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ 4000 రూపాయలు అందజేస్తామన్నారు. రేషన్ షాప్‌లో బియ్యంతో పాటు 9 సరుకులు ఇస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ 500లకే అందజేస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. మహిళలకు బస్సు సౌకర్యం ఉచితంగా అందిస్తామన్నారు. కావున కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని, రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని మాజీ మంత్రి చిన్నారెడ్డి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, మాజీ పట్టణ అధ్యక్షులు డి కిరణ్ కుమార్ అడ్వకేట్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, మాజీ కౌన్సిలర్ కష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, ఆసిఫ్ మెంటపల్లి రాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయంతి

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు,అమర చింత పట్టణాలలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కే దయాకర్ రెడ్డి జయంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆత్మకూరు, అమర చింత పట్టణాలలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బేడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో మేడేపల్లి బాలకృష్ణారెడ్డి, గాలి పంపు శ్రీనివాసులు,డి. శ్రీనివాస్ రావు, దేవరపల్లి కురుమాన్న బాలకృష్ణ పురం,వెంకటేష్, ఆయన అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు, పేదల పక్షపాతి ప్రభుత్వం : ఎమ్మెల్యే

చిన్నంబావి : మండల కేంద్రంలో గురువారం సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బీర వార్షవర్ధన్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు పేదలకు సంక్షేమ ప్రభుత్వమని ఆయన అన్నారు. రైతులకు ఉచిత కరెంటు రైతులకు రైతు బీమా లాంటివి ఎన్నో ప్రభుత్వం నుంచి రైతులకు అందుతున్నాయని ఆయన అదేవిధంగా పేదలకు ప్రతి ఒక్కరికి ఎన్నో సంక్షేమాలు ప్రతి ఒక్కరి ఇంట్లో పొందే విధంగా ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన అన్నారు.సభ అధ్యక్షురాలుగా ఎంపీపీ సోమేశ్వరమ్మ సభను నిర్వహించారు. కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కిషన్ నాయక్, జడ్పీటిసి వెంకటరమణమ్మ, కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బి. నరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధు కార్యక్రమానికి హాజరయ్యారు వ్యవసాయ శాఖ సమీక్ష జరిగింది. మండలంలోని మొత్తం రైతులు 11,270 మంది ఉన్నారు దీనికి రైతుబంధు బడ్జెట్ పద్నాలుగు కోట్ల 58 లక్షల 62 వేల 188 రూపాయలు కేటాయించడం జరిగింది రైతుబంధు లబ్ధి పొందిన రైతులు పదివేల 875 మంది లబ్ది పొందారు. ఆ రైతుల ఖాతాలలో 13కోట్ల 35 లక్షల 44 వేల 107 రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. రైతు బీమా సంబంధించిన మొత్తం రైతులు 10953 అర్హులైన రైతులు 7632 రైతులు 2653 చనిపోయిన రైతులు 30 మంది, రైతు బీమా లబ్ధి పొందిన రైతులు 30 మంది ఉన్నారు. పీఎం కిసాన్ పథకంలో భాగంగా 643 మంది కుటుంబాలకు 2000 చొప్పున 13 విడతల్లో జమ చేయడం జరిగిందని అగ్రికల్చర్ ఆఫీసర్ తెలిపారు. మండలానికి సంబంధించిన ఫర్టిలైజర్ వివరములు 2023 ఖరీఫ్ సీజన్ కు యూరియా 2500 మెట్రిక్ టన్నులు వచ్చిందని తెలిపారు. విద్యపై ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ వివరిస్తూ మండలంలోని ఈ విద్యా సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న మొత్తం బాలబాలికలు 200671 మంది ఉన్నారని తెలిపారు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచే ఎనిమిదో తరగతి వరకు ఆంగ్ల మధ్యమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు అయ్యవారిపల్లి సర్పంచ్ రామస్వామి యాదవ్ వెల్టూర్ సర్పంచ్ మధు, కుప్పునూరు సర్పంచ్ నంది కౌసల్య రాజేశ్వర్ రెడ్డి అమ్మాయి పల్లి చక్రధర్ గౌడ్, బెఖ్యం సర్పంచ్ పద్మ లక్ష్మి, సత్య రాణి శివమ్మ, ఎంపీటీసీలు వడ్ల రాజు మౌలాలి లక్ష్మి ఎంపీడీవో పరిశుభ్రంధి సెక్రటరీ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ వెంచర్ ప్లాట్ల తొలగింపు

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో గల అగ్రిగోల్డ్ వెంచర్ లో వెలసినటువంటి ప్లాట్లను మున్సిపల్ చైర్మన్ట్ గట్టు యాదవ్ మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి జెసీబీ సాయంతో తొలగించారు వెంచర్ లో పార్క్ కోసం వదిలిన స్థలంలో నిబంధనలు ఉల్లంగించి ప్లాట్లు వేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ వెంచర్ లో పార్కు స్థలాన్ని కొందరు రియల్ వ్యాపారాలు అక్రమంగా ప్లాట్లు వేశారని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్. గట్టు యాదవ్ మాట్లాడుతూ గతంలో అగ్రి గోల్డ్ సంస్థ వేసిన వెంచర్ లో మూడు పార్కు స్థలాలు ఉన్నాయని, కానీ అందులో ఉన్న ఒక పార్కు స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా ప్లాట్లు వేశారని తెలిపారు. అట్టి అక్రమ ప్లాట్లను జేసిబితో తొలగించడం జరిగిందని వెల్లడించారు. ఎవరైనా పార్కు స్థలాలను కబ్జా చేయాలని చూస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బొడ్డెమ్మలతో రెండవ ఏఎన్ఎంల నిరసన



వనపర్తి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బొడ్డెమ్మలు ఆడి రెండవ ఏఎన్ఎంలు పాటలు పాడుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. రెండవ ఏఎన్ఎంల సమ్మె శుక్రవారానికి మూడవ రోజుకు చేరు కుంది. తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రం పంచాయతీ రాజ్ కార్యాలయం ఆవ రణలో "కాంట్రాక్ట్ జీతమండి-కడుపు అసలే నిండదండి"అంటూ పాడిన పాట ఆకట్టుకుంది. ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, ఏఎన్ఎంల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం నాయకులు కష్ణవేణి, సుమిత్ర, లక్ష్మమ్మ, పార్వతి, రాధ, లలిత, శ్రీదేవి, పరమేశ్వరి పాల్గొన్నారు.

28న మైనారిటీస్‌కు సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ స్క్రీనింగ్ పరీక్ష

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ యూపీఎస్సీ, సి సా ట్ 2023- 24 కుగాను స్క్రీనింగ్ పరీక్ష మైనారిటీస్ అభ్యర్థులకు ఈనెల 28న మధ్యాహ్నం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఉంటుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి ఆర్ ఎల్ సి హవీలా రాణి తెలిపారు. ముస్లింలు, క్రిస్టియన్లు సిక్కులు,, జైనులు ,బౌద్ధులు ,పారసీ లు అర్హులని మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 040- 232 36112 సంప్రదించాలని వారు తెలిపారు.

ముస్లిం ఖబరస్థాన్ ప్రారంభం.,

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణ పురం గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,2.50 లక్షల రూపాయలతో రూపొందించిన ముస్లిం ఖబరస్థాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుకారాం నాయక్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, గ్రామ ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ ఫంక్షన్ హాల్ లో విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆయనను సన్మానించారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది . ఐటి సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ,ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరైనారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ శాఖలపై కొనసాగిన చర్చల్లో కరెంటుపై మున్సిపాలిటీ గ్రామాలకు విడివిడిగా లైన్లు ఉండాలని, అదేవిధంగా కొత్తగా ఏ.ఈ. ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు , వైస్ చైర్మన్ కోటేశ్వర్,పిఎసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, జెడ్పిటిసి శివ రంజని, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సే ఏ.రాజు, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సర్పంచులు వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు ప్రజలందరికీ చేరువవ్వాలి

మదనాపురం :మిషన్ భగీరథ నీరు ప్రజల ఇండ్లకు చేరువయ్యే విదంగా తోడ్పడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మెగారెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని భగీరథ నీళ్ళ ట్యాంకు దగ్గర ఇటీవల వీఆర్ఏ ల నుండి మిషన్ భగీరథ హెల్పర్స్ గా నూతనంగా వచ్చిన సిబ్బందికి శుక్రవారం నాడు పలు అంశాలపై శిక్షణతో అవగాహన కల్పించి మాట్లాడారు.వాటర్ ట్యాంకుల దగ్గర ఉన్న మెయిన్ వాల్స్ ప్రారంభిస్తే నీరు ఎక్కడికి వెళ్తుందో గమనించి జాగ్రత్తలు పాటించాలన్నారు.నీళ్ళ సరఫరాలో ప్రజల నుండి పిర్యాదులు రాకుండా అందరికి అందుబాటులో ఉంటూ విడుదల చేయాలని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జైపాల్ రెడ్డి, అమిత్ కుమార్, ఆత్మకూర్, కొత్తకోట ఏఈలు రుకేందర్ రెడ్డి,శివానంద్, జూనియర్ అసిస్టెంట్లు వెంకటయ్య,చంద్రమోహన్ తో పాటు మిషన్ భగీరథ హెల్పర్లు పాల్గొన్నారు.

కంచె రాజులకు ఘన సన్మానం

వీపనగండ్ల : జాతీయస్థాయిలో ఫోటోగ్రఫీలో ఫెడరేషన్ ఇండియన్ ఫోటోగ్రఫీ కంచ,రాజుకు అవార్డు రావడం జరిగింది దీనికి సంబంధించి అద్భుతమైన చిత్రాలు ఎన్నో చిత్రీకరించినందుకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ వారు గుర్తించి ఏ ఎఫ్ ఐ పి హానర్ ఇచ్చారు. వనపర్తి ఫోటోగ్రాఫర్ జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చినందుకుగాను వనపర్తి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ ఘనంగా శాలువాతో రాజును సన్మానం చేశారు ఎవడుకు రావడానికి ప్రోత్సహించిన నవీన్ ,రమేష్ ను అభినందించారు.

బీసీ బంధు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మండల పరిషత్ ఆవరణలో జరిగిన బీసీ బంధు చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పట్టణ మరియు మండల పరిధిలోని గ్రామాలకు మొత్తం 108 చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని గత కొన్ని సంవత్సరాలలో అభివృద్ధి పథంలో నడిపించాలని గుర్తు చేశారు. నీటి కాలువల ఏర్పాటు ద్వారా రైతులకు సాగునీరు అందుతుందని, నియోజకవర్గంలో 3 మున్సిపాలిటీలు, 41 గ్రామపంచాయతీలో కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పిటిసి శివరంజని, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి(ఆత్మకూర్) లక్ష్మీకాంత్ రెడ్డి(రే చింతల) వివిధ గ్రామ సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా బాలల పరిరక్షణ అధికారి యం. రాంబాబు
- బాల్య వివాహ నిషేధ చట్టం 2006, ఫోక్సో చట్టం 2012, చైల్డ్ లేబర్ యాక్టల మీద అవగాహన



వనపర్తి : విద్యార్థినీ విద్యార్థులు బాల బాలికల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి యం. రాంబాబు సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం బాలల హక్కులు, రక్షణ చట్టాలపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి యం.రాంబాబు మాట్లాడారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006, ఫోక్సో చట్టం 2012, చైల్డ్ లేబర్ యాక్టల మీద అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలకు, 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలురకి వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందన్నారు. ఫోక్సో చట్టం 2012 ప్రకారం బాలలపైన ఎటువంటి లైంగిక వేధింపులకు గురిచేసినా చట్టం ప్రకారము శిక్ష పడుతుందన్నారు. సేఫ్‌టచ్, అన్‌సేఫ్ టచ్ గురించి అమ్మాయిలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బాలల కోసము పనిచేస్తున్న బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి వారికి తగు న్యాయం చేకూర్చేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ విజయ లక్ష్మి, డిసిపియు సోషల్ వర్కర్ యం.నరేందర్, చైల్డ్ లైన్ సిబ్బంది రవిరాజు, రాజు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిన్నంబావిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది
- కొనసాగుతున్న సమరభేరి జీపు యాత్ర



చిన్నంబావి :మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది తెలిపారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా జీపుయాత్ర బృందం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. చౌరస్తాలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడుతూ. నూతన మండలంగా ఏర్పాటైనా ఆరు సంవత్సరాలు గడుస్తా ఉన్న మండల కేంద్రంలో పాఠశాల,జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయకపోవడం, ఈ ప్రభుత్వానికి విద్యారంగం మీద ఇంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. కాబట్టి తక్షణమే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయా లన్నారు. రెసిడెన్స్ పాఠశాలను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు మల్లేష్, ఈశ్వర్, మహేష్, వంశీ,ఇంద్ర,ప్రసాద్,చరణ్ పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ సమస్యల నిలయంగా మారిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది అన్నారు. ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమరభేరి జీపు యాత్ర వీపనగండ్లకు చేరు కున్నది. సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ ప్రభుత్వం విద్య పరిరక్షణక సమరభేరి జీపు యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ హాస్టల్ ను, బుద్ధ జూనియర్ కళాశాలను బృందం పరిశీలించారు. విద్యార్థులు పలు సమస్యలను బృందం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేష్ ,ఈశ్వర్ మహేష్, చరణ్, వంశీ పాల్గొన్నారు

సజావుగా సర్వసభ్య సమావేశం


నవతెలంగాణ-బిజినేపల్లి :



మండల సర్వసభ సమావేశం మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను ప్రజలకు చేరుకునే విధంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రజలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు ప్రజలకు అవసరమయ్యే మొక్కలను వేప, చింత లాంటి ఆయుర్వేద మొక్కలను నాటడం వల్ల వాతావరణ కాలుష్యం నివారించవచ్చని గౌరవ ఎంపీటీసీ కోరారు. కారుకొండ సర్పంచ్ మధ్య శ్రీశైలం మాట్లాడుతూ మా గ్రామంలో వైద్య అధికారులు సమయానికి రావడంలేదని, ఒకవేళ వచ్చిన తక్కువ సమయంలో ఉంటూ ఎవరికి అందుబాటులో ఉండడం లేదని ఆయన తెలిపారు. అదేవిధంగా మా గ్రామానికి గత మూడు రోజుల నుండి కరెంటు రావడం లేదని నేను కానీ ప్రజలు ఫోన్ చేసినా సంబంధిత ఏఈ స్పందించడం లేదన్నారు. అందుకని మా గ్రామానికి త్రాగడానికి నీళ్ల లేక అనేక అవస్థలు పడుతున్నామని, కొన్ని కొన్ని చోట్ల స్తంభాలు ఒరిగి ప్రమాదానికి గురవుతున్నాయని తెలియజేశారు. దీనికి సంబంధించి మాకు లైన్మెన్ నియమించాలని ఆయన కోరారు. ఈ కరెంటు సమస్యలతో అనేక గ్రామాలు ఇబ్బందులు గురవుతున్నారని ప్రజా ప్రతినిధులు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధికారి ఈ.కృష్ణయ్య, వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మంగి విజయ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రాఘవేందర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-బిజినేపల్లి :



నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండలానికి అతి సమీప దూరంలో ఉన్న చిన్న కుగ్ గ్రామం బోయాపూర్ గ్రామానికి చెందిన కె.రాఘవేందర్ నిరుపేద కుటుంబంలో జన్మించిన కే.రాఘవేందర్ వారి తల్లిదండ్రులు వెంకటయ్య, వెంకటమ్మకు రెండవ సంతానముగా జన్మించి చదువుపై మక్కువతో ఒకటవ తరగతి నుండి రెండవ తరగతి వరకు బోయాపురంలో విద్యను అభ్యసించారు. మూడు నుండి నాలుగు తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ బిజినాపల్లి చదివి, 6 నుండి పదవ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ బిజినపల్లిలో విద్యా అభ్యసించారు. ఇంటర్, డిగ్రీ పాలెం ఓరియంటల్ కాలేజీలో చదువుతూ పీజీ ఎం.పీహెచ్ఐఎల్, పీహెచ్‌డీ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాదులో పూర్తి చేశారు. విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. తెలుగు శాఖ ఆచార్య జి.అరుణ కుమారి పర్యవేక్షణలో తెలుగులో బహుజన వచన కవిత్వం-వస్తు, రూప విశ్లేషణ అనే అంశంపై రాఘవేందర్ పరిశోధన చేశాడు. శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ఆగస్టు 17న ఫైనల్ వైవా నిర్వహించారు. తదనతరం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. కష్టపడి మంచి పరిశోధన చేశాడని హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఫ్యాకల్టీ మెంబెర్స్, చదువు కోసం తల్లిదండ్రులు, స్నేహితులు ఎంతో చేదోడు వాదోడుగా ఉన్నారు. ఈ పరిశోధన సఫ్లవృతం కావడానికి గురువులు సహాయం ఎంతో ఉంది. ఈ పరిశోధన సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని బైరాపూర్ గ్రామం నుండి రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ వరకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో రూ.4 కోట్లతో రోడ్డు పనులను శుక్రవారం సర్పంచ్ దార్ల కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దార్ల కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి కలగానే మిగిలిపోయిన బీటీ రోడ్డు నిర్మాణం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో చేపట్టడం హర్షించదగ్గ విషయమని సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా మండలంలోని బైరాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్మమన్నారు. బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వీరత్వానికి ప్రతిక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి :



మొగలాయిల పాలన నుంచి విముక్తులను చేయడానికి బహుజనులందరినీ ఏకం చేసి విజయం సాధించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల వీరత్వానికి ప్రతిక అని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా మండల కౌండిన్య దళం గౌడ సంఘం మండల గౌరవ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌తో పాటు కౌండిన్య దళం గౌడ సంఘం నాయకులు సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ విగ్రహం చుట్టుపక్కల ఈత చెట్లను నాటారు. బాణసంచా కాల్చి కేకును కట్ చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మొగలాయిల పాలనలో జరిగే దౌర్జన్యాలను, అణగారిన వర్గాలపై మొగలాయిలు చేసే దాడులను సహించలేక బహుజనులందరినీ ఏకం చేసి ఒక తాటిపైకి తెచ్చి సైన్యంగా ఏర్పాటు చేసి గోల్కొండ కోటను జయించిన ధైర్యశాలి, అపర చానిక్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. అన్ని కులాలను కలుపుకొని బహుజనులందరినీ ఏకం చేసి మొగలాయిలను గడగడలాడించిన వీర యోధుడన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌండిన్య దళం గౌరవాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, గౌరవ సలహాదారు ఉదయ గౌడ్, మండల అధ్యక్షుడు సాయికుమార్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు భరత్ కుమార్ గౌడ్, వంశీ గౌడ్, సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, సత్యం గౌడ్, కృష్ణ గౌడ్, బిచ్చన్న గౌడ్, నరేష్ గౌడ్, రవి గౌడ్, వెంకట్ గౌడ్, పెద్ద శీను, చిన్న శీను, రామస్వామి, వెంకట్ గౌడ్, సుదర్శన్ గౌడ్, లింగస్వామి గౌడ్, శివశంకర్ గౌడ్, ధర్మేందర్ గౌడ్ పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళి

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్ :



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి డబ్బులు సహా యం చేయడంతో పాపన్న పేరు జనగాం ప్రదేశంలో మారుమోగిందన్నారు. గ్రామాల్లోని యువకులు పాపన్న వద్ద సైనికులుగా చేరారనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, కుంభం ప్రవీణ్ గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలు

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్ :



ఈ నెల 17,18 తేదీల్లో నిర్వహించిన అండర్ -14 అండర్-17 బాలబాలికల క్రీడోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. సాంఘీక సంక్షేమ పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహించిన ఈ క్రీడల్లో దాదాపు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుంచి దాదాపు 600 మంది విద్యార్థులు కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు. టోర్నమెంట్ కం సెలక్షన్ నిర్వహించారు. నైపుణ్యం గల క్రీడాకారులను ఎంపిక చేశారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు తాలూకా స్థాయిలో పాల్గొనవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, డాక్టర్ గువ్వల బాలరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రామారావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్లు, సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ రాముల నాయక్ ఎస్‌జీఎఫ్ అచ్చంపేట కన్వీనర్ నాగేశ్వరరావు, పీడీ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మల్లయ్య, పాండు, జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

ఓర్వలేకనే రేవంత్ రెడ్డికి భద్రత కుదింపు

నవతెలంగాణ-తిమ్మాజిపేట :



పీసీసీ అధ్యక్షుడు మల్కాజ్ గిరి ఎంపీ రేవంత్ రెడ్డికి వ్యక్తిగత భద్రత కుదించడం ఓర్వలేకనే చేశారని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు దానం బాలరాజ్ అన్నారు. మండల కేంద్రం తిమ్మాజిపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డికి భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రతి సమస్యపై నిలదీస్తున్నందుకు ఆయనకు భద్రత కుదిరించారని ఆయన ఆరోపించారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా, ఎంపీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే ఆయనకు ఏర్పాటు చేసిన భద్రతను తగ్గించడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆయనకు భద్రతను తగ్గించి ప్రజలలో తిరగకుండా చేయాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారన్నారు. కానీ రేవంత్ రెడ్డికి ప్రజల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్నారు. పీసీసీ అధ్యక్షుడికి తొలగించిన భద్రతను పెంచా లని లేనిపక్షంలో రాష్ట్ర, జిల్లా నాయకులు సూచన మేరకు ఆందోళన చేపడతా మని ఆయన హెచ్చరించారు. సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, నాయకులు తిరుపతయ్య, ఆంజనేయులు ఉన్నారు.

వ్యవసాయ రంగానికి సీఎం పెద్దపీట

- రైతు ప్రతి అవసరాన్ని తీర్చేలా వ్యవసాయ రంగం పటిష్టత
- రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక వ్యవసాయ ఆహార ఉత్పత్తుల కేంద్రాలు
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

రైతే రాజుగా, రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీటవేసి అభివృద్ధి పథాన తీసుకెళ్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు లక్షలోపు రుణమాఫీ చేసినందుకు గాను అచ్చంపేట నియోజకవర్గ రైతాంగం తరపున ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వివిధ రంగాలలో 17లక్షల మందికి అలాగే ఐటీ రంగంలో 6లక్షల మందికి కొలువులు వచ్చాయన్నారు. కేసీఆర్ దూరదృష్టి, సంపదను సృష్టించే విజన్ వున్నందుననే నాటి ప్రభుత్వాలు పెండిరగ్‌లో పెట్టిన వాటిని క్రమబద్దీకరించడమే కాకుండా నూతన ప్రాజెక్టుల నిర్మాణం, నిరంతర విద్యు, రైతుబంధు, రైతు భీమాలతో రైతు సంక్షేమానికి నూతన సంక్షేమ బాటలు వేసి భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమానికి బాటలు వేస్తూ దేశానికి ఆదర్శప్రాయమయ్యారన్నారు. ప్రతి రైతు అవసరాన్ని తీర్చే విధంగా వ్యవసాయ రంగాన్ని సీఎం కేసీఆర్ పటిష్టపరిచి మలిదళ ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చారన్నారు. నాడు పొట్ట చేతబట్టుకొని కూలీ పనులకు పొరుగు రాష్ట్రాలకు పోయిన తెలంగాణ రైతులు నేడు ఇతరులనే కూలీలుగా పెట్టుకునే స్థాయికి ఎదిగారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక వ్యవసాయ ఆహార ఉత్పత్తుల కేంద్రాలను ద్వారా బహుళ ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. తెలంగాణ దినదినాభివృద్ధిని నేడు యావత్ భారతావని చూసి ఆశ్చర్యానికి లోనవుతున్నదన్నారు. నేడు మనకు రావాల్సిన పన్నుల వాటాను నిలదీసే స్థాయికి తెలంగాణ ప్రభుత్వం చేరుకుందన్నారు. ఇదంతా కేసీఆర్ సమర్థత కాదా అని అన్నారు. 2వ సారి రైతు రుణమాఫీ తదనంతరం ఎన్నికల కోడ్, అనంతరం కోవిడ్ వల్ల లక్షలాది కోట్ల రూపాయల నష్టం వాటిల్లినా అధిగమించి నేడు ఒక్క రోజులోనే సింగిల్ ఫేమంట్‌గా రూ.6వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేయడం ద్వారా రికార్డు నెలకొల్పి తెలంగాణ రైతాంగం సంబరాలలో వుంటే ప్రతిపక్షాలు మాత్రం ఏమి మాట్లాడాలో పాల్పోక పొందన లేని విమర్శలు చేస్తూ క్షణికానందం, శునకానందాన్ని పొందుతున్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణాలో సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడంతో వ్యవసాయ భూములు దొరకడం లేదని అంతర్జాతీయ పత్రికలలో మన తెలంగాణ భూముల గురించి ప్రధానాంశంగా ముఖచిత్రంతో ప్రచురించడం, ఒక్క ఎకరాకు సుమారు 100 కోట్ల ధర తెలంగాణలో పలుకుతుందని పొరుగు రాష్ట్రాల నేతలు అంటున్నారు. అంటే వ్యవసాయ రంగాన్ని ఉన్నత స్థాయిలో తీసుకుపోయిన సీఎం కేసీఆర్ దూరదృష్టికి ఇంతకంటే నిదర్శనమేముందని ప్రతిపక్షాలనుద్దేశించి ప్రశ్నించారు. అచ్చంపేట నియోజకవర్గంలో లిఫ్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పిలిశామన్నారు. నిధులు ఎక్కడ నుండి తెస్తారని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల పొలాలకే నీరందించడం ద్వారానే సమాధానమిస్తామని చురక అంటించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బలుస అరుణ, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ్మా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కే.తులసీరాం నాయక్, ఎంపీపీ ఆర్.శాంతాబాయి, లోక్యానాయక్, కౌన్సిలర్లు, ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి



కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు రద్దు సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల రైతు సంఘం కార్యకర్తలకు, నాయకులకు తెలకపల్లి మండల కేంద్రంలోని ఇరువేంటి జయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో రెండు రోజుల శిక్షణ తరగతుల్లో మొదటిరోజు ఆయన పాల్గొని రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు వాటిలో రైతు రంగం జోక్యం అనే అంశంపై క్లాసు బోధించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పి.జంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకమైన రైతు చట్టాలు తీసుకువస్తే సంవత్సరం పాటుగా ఢిల్లీ చుట్టుపక్కల పోరాటం చేసి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే విధంగా పోరాటం చేశారు .అదే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల నాయకులకు రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలు విద్యుత్తు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. పోరాటంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర మంత్రి కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ చుట్టుపక్కల పంట వ్యర్థాలు తగలబెట్టే సందర్భంగా నమోదు చేసిన క్రిమినల్ కేసులు అన్నిటిని ఉపసంహరించుకోవాలన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలని వీటన్నిటిని పరిష్కరిస్తామని రాతపూర్వకమైన హామీని నేటికి అమలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో ధరణి సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతునందున రాష్ట్ర ప్రభుత్వమే గ్రామస్థాయి వరకు ప్రభుత్వ సిబ్బందిచే సర్వేలు చేయించి గ్రామ గ్రామాన రవీందర్ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలు ధరణి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు చివరి ఆయకట్టు వరకు కూడా మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే భవిష్యత్తులో నాగర్‌కర్నూల్ జిల్లాలో అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు సంఘాలను కలుపుకొని రైతాంగ పోరాటాలకు సిద్ధమవుదామని ఆయన పిలుపుచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్, లక్ష్మణ్, ఉపాధ్యక్షులు దేశీయ నాయక్, సహాయ కార్యదర్శి నాగరాజుగౌడ్, కోశాధికారి పి.శివశంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.మాలిక్, సీనియర్ నాయకులు విజయ్ గౌడ్, చింతల నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి కాన్పు ప్రభుత్వ ఆస్పత్రిలోనే జరిగేలా ప్రసవ ప్రణాళిక

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.సుధాకర్ లాల్

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్



ప్రతి కాన్పు ప్రభుత్వ ఆస్పత్రిలోనే జరిగేలా ప్రసవ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.సుధాకర్ లాల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ కె.సుధాకర్ లాల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు, పర్యవేక్షణ సిబ్బందికి, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్‌కు అచ్చంపేట ఏరియా ఆసుపత్రి సిబ్బందికి సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఆస్పత్రుల కో-ఆర్డినేటర్ డాక్టర్ రమేష్‌చంద్ర మాట్లాడుతూ ప్రతిరోజు 24గంటలు నిపుణులైన వైద్య నిపుణులు స్టాఫ్ నర్సులు అందుబాటు లో ఉంటారన్నారు. హైరిస్క్ గర్భిణీలను తప్పనిసరిగా ప్రాంతీయ ఆస్పత్రి అచ్చంపేటకు పంపించాలన్నారు. హైరిస్క్ గర్భిణీలను కాన్పు తేదీకి 10రోజులు ముందుగా ఆస్పత్రిలో అడ్మిట్ చేయాలన్నారు. కాన్పుల సంఖ్య పెంచే విధంగా అందరూ సహకరించాలని కోరారు. ప్రతి శుక్రవారం కుటుంబ నియంత్రణ చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి మంగళ, గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో గర్భిణీలకు 18-22 వారాల మధ్య టిఫ్ఫాస్కాన్ సౌకర్యం ఉంటుందన్నారు. కావున గర్భిణీలను 102 వాహనం ద్వారా తరలించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయవలసిందిగా తెలిపారు. ప్రతి మంగళవారము మన్ననూర్, బల్మూర్, ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశ ముఖద్వారం క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మహిళలకు ఋతు స్రావం సమస్యలు, సంతాన లేమీ సమస్యలు, తదితర పోషకాహార సమస్యలతో బాధపడుతుండే వారిని ప్రతి మంగళవారం ఈ మూడు ప్రాథమికారి కేంద్రాలకు పంపించాలన్నారు. జీవనశైలి వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాంబినేషన్ (డ్రగ్స్) అందుబాటులోకి వచ్చాయని, ఎవరు కూడా ప్రైవేట్‌లో వెళ్లకుండా ఈ కాంబినేషన్ మందులు వాడుకునే విధంగా అవగాహన కలిగించి ప్రోత్సహించాలన్నారు. ప్రతి కాన్పు ప్రభుత్వ ఆస్పత్రిలోనే జరగాలని, ఒకవేళ ప్రైవేట్ ఆస్పత్రిలో కాన్పు జరిగితే, ఆ సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తారాసింగ్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ స్రవంతి, డాక్టర్ హరిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, స్టాఫ్ నర్సులు, ఉప మలేరియా అధికారి అశోక్ ప్రసాద్, పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల, గ్రామ బూత్‌స్థాయి సమీక్ష సమావేశం



ఉప్పునుంతల : మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మండల కమిటీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఏర్పాటు చేసిన మండల, గ్రామస్థాయి బూత్ కమిటీల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ సి.వంశీకృష్ణ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో బూతు అధ్యక్షులు, బూతు కార్యదర్శులు, బూతు సభ్యులు గడపగడప తిరుగుతూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయ్యాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్షన్లు దగ్గర పడుతున్న తరుణంలో ప్రజలను మభ్యపెడుతూ ఆడుతున్న డ్రామాలు ప్రజకు తెలియజేయాలన్నారు. గత ఎలక్షన్‌లో ఇచ్చేన హామీలు అవి నెరవేర్చకుండా ఇప్పుడు దరఖాస్తుల పేరిట కుల వృత్తులకు లక్ష రూపాయలు, మైనార్టీలకు లక్ష రూపాయలు, గృహ లక్ష్మీ పథకం కింద మూడు లక్షల ఆర్థిక సాయం, కొత్త రేషన్ కార్డులు అన్ని ప్రజలను దరఖాస్తుల పేరిట మీసేవ సెంటర్ దగ్గరకు, అధికారుల చుట్టూ తిప్పడం తప్ప అందులో ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు ఒరిగేది ఏమిలేదన్నారు. రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తామన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎలక్షన్‌లో మాట ఇచ్చినప్పటికీ అవి ఇంతవరకు చెల్లించక రైతులు తీసుకున్న రుణాలను రెన్యువల్ చేయాలేని పరిస్థితుల్లో ఉండి పంటలు పండక నష్టపోయి పంట నష్టపరిహారం అందక రైతులు సకాలంలో రెన్వాల్ కూడా చేసుకోలేని పరిస్థితుల్లో ఉండి వడ్డీకి వడ్డీ, చక్ర వడ్డీ లక్ష రూపాయలు ఉన్న రుణాలు రెండు లక్షలు కావడంతో రైతులు అయోమయంలో పడ్డారన్నారు. రుణమాఫీ చేస్తామని ప్రకటించినప్పటికీ అవి ఎవరికి వర్తిస్తాయని, ఎప్పటి వరకు వర్తిస్తాయనేదానిపైన స్పష్టత ఇయ్యలేని ప్రభుత్వాన్ని గద్దదించాలని ఎద్దేవ చేశారు. ఇలాంటి పథకాలకు ఎవ్వరు మోసపోవద్దని గడప గడప తిరిగి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఏది అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్‌తోనే సాధ్యమని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకపోయే విధంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ : మాజీ మంత్రి జూపల్లి



కొల్లాపూర్ : రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ అని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోనీ 5వ వార్డులో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డులోని ప్రతి గడపకు వెళ్లి ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్, రూ.500లకే ఆడబిడ్డలకు గ్యాస్ సిలిండర్, అర్హులైన వారికి రూ.4వేలు పెన్షన్, పేద వారి ఇంటి నిర్మాణం కొరకు రూ.5లక్షల వరకు ఆర్థిక సహాయం పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కాంగ్రెస్‌లో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అధికారానికి అమ్ముడుపోలేదని అధిక విద్యుత్ బిల్లుల వసూళ్లపై పోరాటం చేశానన్నారు. రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004లో సీఎం అయిన తర్వాత రైతులకు ఉచిత విద్యుత్తు అమలు చేశారన్నారు. అందులో నా భాగం ఉందని వారు ప్రజలతో చర్చించారు. కాంగ్రెస్‌కే ఓట్లు వేస్తామని, కాంగ్రెస్ ఉన్నప్పుడే మాకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని ఇప్పుడు ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఏమి చేయలేదని ప్రజలు గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ



కొల్లాపూర్ : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహరంలో భాగంగా శుక్రవారం కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రఘుప్రొలు విజయలక్ష్మి చంద్రశేఖరచారి మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనర్ సొంటే రాజయ్య కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఇంటింటికీ మొక్కలను అందజేస్తామన్నారు. అందులో భాగంగా పూల మొక్కలు, పండ్ల మొక్కలను పంపిణీ చేస్తామని చైర్మెన్ తెలిపారు. కొల్లాపూర్ పట్టణాన్ని హరిత కొల్లాపూర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని చైర్మన్ పిలుపునిచ్చారు. హరితహారంతోనే పర్యావరణ సమతుల్యం అవుతుం దన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను పెద్ద వృక్షాలుగా పెరిగే విధంగా సంరక్షించాలని కోరారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటిని ఆదర్శ మున్సి పాలిటిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చైర్మెన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయం

కల్వకుర్తి : మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయమని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కిష్టారెడ్డి మూడవ వర్ధంతి కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సత్యం ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కల్వకుర్తి నియోజక వర్గం అన్నారు. కిష్టారెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, స్థానిక ఎంపీపీ మనోహర చెన్నకేశవులు, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం



కోడేరు : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన నాగరాజు తండ్రి మహానంది సీఎంఆర్ పథకం కింద మంజూరైన రూ.18వేల చెక్కును శుక్రవారం కోడేరు గ్రామ సర్పంచ్ వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి కింద అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ఆపద్బందులాగా ఆదుకుంటుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలను కాపాడేందుకు తెలంగాణ పభ్రుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందన్నారు. అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ బాలస్వామి, బీఆర్ఎస్ మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బింగినాగేంద్రం పాల్గొన్నారు.

రిటైర్మెంట్ టీచర్ మురళి కన్నుమూత



ఉప్పునుంతల : మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి (రిటెర్మెంట్ టీచర్) బొల్లంపల్లి మురళి గురువారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ సి.వంశీకృష్ణ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్టా అనంత రెడ్డి, గ్రామ సర్పంచ్ సరితా, కాశన్న యాదవ్, శేఖర్ గౌడ్, ఆలూరి శ్రీను, భాస్కర్ పాల్గొన్నారు.

నేడు సర్వసభ సమావేశం

వంగూరు : మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర శనివారం సర్వసభ సమావేశం ఉంటుందని స్థానిక ఎంపీపీ భీమమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ పోతుగంటి రాములు హాజరవుతున్నారు. కావున ప్రతి ఒక్క సర్పంచి, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తప్పకుండా ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



వెల్దండ : మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన ఎగిరి శెట్టి శేఖర్(45) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. శేఖర్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయం సర్పంచ్ వెంకటమ్మతో కలిసి అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ సైదయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అలీ, వార్డు సభ్యులు మార్కడయా, శేఖర్, వెంకటయ్య, తానేశ్ యాదవ్, సత్యనారాయణ, ముంత వెంకటయ్య కుమ్మరి శేఖర్, అంజి మాస్టర్, పత్తి వెంకటయ్య యాదగిరి, శ్రీను, సాయిబాబు, బీముసింగ్ ఉన్నారు.

మున్నా సాత్ దేవాలయానికి గ్రానైట్ బండలు

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని సిలోని భావితాండ మున్నా సాద్ దేవాలయ నిర్మాణ పనులు కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో గ్రానైట్ బండలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ్లీ టాక్య నాయక్, రమేష్, లచ్చిరాం, సురేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ఆపదలో అండగా ఐక్యత ఫౌండేషన్

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని పలుగు తండాకు చెందిన నేనావత్ స్వర్ణ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వరప్రసాద్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యం ఇచ్చారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు



కల్వకుర్తి టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ డిక్లరేషన్ వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 500కే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు బాలరాజు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మల్దకల్ మండల కేంద్రానికి చెందిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు బీఆర్ఎస్ మల్దకల్ ఆధ్వర్యంలో బీజేపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీని విడిచి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచెందుకు బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వెంకటేష్,సవారన్న, చంద్రన్న వెంకటేష్ శీను, లక్ష్మన్న నర్సింహులు, గోవర్ధన్ రాజశేఖర్, నరేష్, ఆంజనేయులు, రమేష్, తిమ్మప్ప రాజేష్, శ్రీనివాసులు, కృష్ణ స్వామి, చంద్రశేఖర్, తిరుమలేష్, తిమ్మప్ప లక్ష్మణ్, రవి, జగదీష్, రామకృష్ణ తిరుమల శీను వీరితోపాటు దాదాపుగా 100 మందికి పైగా కాంగ్రెస్, బిజెపి పార్టీలను విడిచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ తిమ్మారెడ్డి, మండలం పార్టీ అధ్యక్షుడు వెంకటన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, సీతారాం రెడ్డి, చక్రం రెడ్డి,అజమ్, నరేందర్ , రామాంజనేయులు, భగీరథ వంశీ, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కారానికి కృషి.

నవతెలంగాణ- ఉండవల్లి

నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు కన్స్యూమర్స్ గ్రీవెన్స్ ఫోరం చైర్మన్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో వినియోగ దారులు ఫిర్యాదులు అందజేశారు. శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని సబ్ డివిజన్ పరిధిలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులు అందజేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఉచిత కరెంటు అందివాలని మండలం లోను ఎక్కడ ఉచిత కరెంటు అధికారులు ఇవ్వడం లేదని ఫిర్యాదులు పేర్కొన్నారు. కరెంటు సక్రమంగా ఉండడం లేదని బిల్లును పెండింగ్ వంటి సమస్యలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో విద్యుత్తు డియి లక్ష్మణ్ ఏడి చిన్న మార్చుల్ ఆయా మండలంలోని ఏఈలు లైన్మెన్లు సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు లింగనవాయి విద్యార్థులు ఎంపిక



నవ తెలంగాణ- అలంపూర్

మండల పరిధిలోని లింగనవాయి గ్రామ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అలంపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడల్లో వాలీబాల్, కబడ్డీ, కోకో, రన్నింగ్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐదు బహుమతులను సాధించినట్లు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరంగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనపరచాలని ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ప్రణీత కుమారి, అరుణాదేవి, వెంకటనాయుడు, రాజారెడ్డి, పార్వతమ్మ రాముడు, అల్తాఫ్ అభినందించారు.

మందకృష్ణ మాదిగ బాటలో నడుద్దాం

గట్టు : మండలం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ ఆదేశాల మేరకు గురువారం ఆలూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండల ఇంచార్జి బల్గెర ఏసన్న ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి బల్గెర ఏసన్న నూతన కమిటినుద్దేశించి మాట్లాడుతూ...గ్రామంలోని ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ బాటలో పయనించి ఎబిసిడి వర్గీకరణ ఉద్యమంలో భాగస్వాములై భావితరాలకు ఏబిసిడి వర్గీకరణ ఫలితాలను అందజేసేందుకు కృషిచేయాలని కోరారుఅనంతరం ఆలూరు నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు గా డి.నర్సింహులు,అధికార ప్రతినిధి బి.నర్సింహులు,కార్యదర్శి దేవదాస్,ప్రధాన కార్యదర్శి డి.అబ్రహం,కమిటీ కార్యవర్గసభ్యులు డి.సత్యం,డి. నర్సింహులు ,బి.నాని,డి .రాజు,డి. ప్రవీణ్, రామకృష్ణ,వెంకటేష్,బీఈడీ,రమేష్,వెంకటేష్ అగ్రికల్చర్, సందీప ప్రభాకర్,యేసు,నాగన్న లతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల మోజేష్,గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తలతో డీకే అరుణ సమావేశం

గట్టు : మండలం గట్టు మండలం కేంద్రం అంబాభవాని ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు శివారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డికె. అరుణ మాట్లాడుతూ..నెట్టెంపాడు ప్రాజెక్టు సాధించడంతో నేడు పంట పొలాలు పచ్చగా మారి రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.ఈ గద్వాల ప్రాంతంలో నేను చేసిన అభివృద్ధే తప్ప బి ఆర్ ఎస్ నాయకులు చేసింది లేదు, గ్రామానికి సిసి రోడ్లు, స్కూల్ బిల్డింగులు, సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్ మర్లు, కస్తూర్బా భవనాలు,డిగ్రీ కళాశాలలు,అనేక అభివృద్ధి పనులు చేసాను.తొమ్మిదేళ్ల తట్టెడు మట్టి తీయలేని ఈ అసమర్థ ప్రభుత్వం ఎన్నికలు రాగానే గట్టు ఎత్తిపోతల పథకం గుర్తుకొస్తుంది అన్నారు.జూట హామీలతో తొమ్మిది ఏళ్ళు పాలన సాగించి ప్రజలను మోసం చేస్తున్నాడు, బిఆర్ఎస్ పాలనలో ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాల తీశారని అన్నారు.అవినీతిమయమైన కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్రం నుండి తరిమి కొట్టి, సుపరిపాలన అందిస్తున్నటువంటి నరేంద్ర మోడీ పరిపాలన తీసుకోవాలని అన్నారు..ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పి ఎన్ని సంవత్సరాలయింది. కేసీఆర్ ఎందుకు అమలు చేయడం లేదు అని అన్నారు.ఎకరాకు 6వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. కులాలను చూసి పని చేయలేదు.అందరు నా వాళ్లే అనే భావనతో పని చేశాను. రాజకీయాల లబ్ధికోసం కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బలిగేరి శివారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మధుసూదన్ ఆయ్య, బలిగేరా నల్లా రెడ్డి ,రాజు , బిజేవైయం మండల అధ్యక్షుడు కౌశాయి భాస్కర్,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాముడు శక్తి కేంద్ర ఇన్చార్జులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'విద్యా సంస్థలలోని సమస్యలు పరిష్కరించాలి '

ధన్వాడ : విద్య సంస్థలను సమస్యల పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాధి,కారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి బాలు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి విద్యాసంస్థల ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందడం లేదన్నారు.కాబట్టి అట్లాగే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల. దోపిడిని అరికట్టాలని అన్నారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉన్న టీచర్స్ సమయానికి రావడం లేదు కాబట్టి విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల నియమించి సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ జిల్లా నాయకులు కురుమూర్తి మహేష్ రాజశేఖర్ నవీన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి

నవ తెలంగాణ- అలంపూర్

విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ అశోక్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.శుక్రవారం ఎంఈఓ మండల పరిధిలోని సుల్తానాపురం, ర్యాలంపాడు, జిల్లాలపాడు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పాలని, క్రమం తప్పకుండా విద్యార్థుల పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, సమయపాలన పాటించాలని సూచించారు. సమర్ధనను పరీక్షించి, హాజర్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, త్యాగరాజు, ఫరీద్, సీఆర్పీ ఈదన్న లు ఉన్నారు.



బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్

- ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి
- గద్వాల,నారాయణపేట జిల్లాల కలెక్టర్లు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి అధర్శనీయుడని , ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష మోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ 1650 లో జన్మించారని తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. బహుజన నాయకుడైన సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు , షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్వేత ప్రియదర్శిని , జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్ , వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ , జిల్లా అధికారులు , కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జెడ్పి చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ శివాజీ అని దాదాపు 300 సంవత్సరాల క్రితమే వెనకబడిన వర్గాల కోసం పోరాడిన గొప్ప మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రభుత్వం పాపన్న గౌడ్ నిర్మించిన కోటలను రక్షిస్తుందనీ, ముందు తరాలకు చరిత్రను తెలియడానికి గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ , కౌన్సిలర్లు, గౌడ సంఘం



నాయకులు, అధికారులు కృష్ణమా చారి పలువురు జిల్లా అధికారులు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

అలంపూర్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతిని శుక్రవారం అలంపూర్ పట్టణంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయాకర్, మండల కన్వీనర్ దేవరపోగు నాగరాజు, బూత్ అధ్యక్షులు పోతపోగు సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరపోగు బాబు, శ్రీకాంత్, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క 373 జయంతిని పురస్కరించుకొని బహుజన్ సమాజ్ పార్టీ మరియు ధన్వాడ గౌడ్ సంఘం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క ఫోటోకు పూలమాల వేసి, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా ఇంచార్జీ ఏలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి, ఆనాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కులవృత్తిని వదిలిపెట్టి, గోల్కొండ రాజ్యాని పరిపాలిస్తున్నటువంటి మొగలాయి చక్రవర్తిని తక్కువ సైన్యంతో ఆనాడు బానిస బతుకుల నుంచి విముక్తి చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జట్రం లక్ష్మన్న, బాలకృష్ణయ్య గౌడ్, కిషోర్‌గౌడ్, మంగన్నగౌడ్,.బాలకృష్ణ గౌడ్, మంగలి సత్యనారాయణ, అసెంబ్లీ నాయకులు అరవింద్, ధన్వాడ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, కోశాధికారి జడల బాలరాజు, సోషల్ మీడియా కన్వీనర్ తిరుమలేష్ ,రవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలను గోడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. కార్యక్రమంలోని వెంకటస్వామి గౌడ్ వెంకటన్న గౌడ్ ముందు చంద్ర గౌడ్ నరసింహులు గౌడ్ ఆంజనేయులు గౌడ్ వడ్ల కందుడి వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నర్వ : సబ్బండ వర్గాలతో కలిసి మొగలిల సామ్రాజ్యం తో పోరాడి అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చిన యోధుడు వరంగల్ భువనగిరి గోల్కొండ కోట జయించి పాలించిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని దళిత జర్నలిస్టు ఫోరం నర్వ మండల అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ అన్నారు.శుక్రవారం నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామం లో అంబేద్కర్ కూడలి వద్ద గౌడ సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,యువకుల ఆధ్వర్యం లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయికోడు గ్రామంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో గ్రామస్తులందరి సమక్షంలో జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కే రాఘవేందర్ గౌడ్,సురేందర్ గౌడ్,రామాంజనేయులు గౌడ్, డి రాములు,టుడే ఎక్స్ప్రెస్ రిపోర్టర్ మ్యాతరి గోపాల్,జీ ఆంజనేయులు,గ్రామ పెద్దలు జీ కోటన్న,చిన్న ఎల్లప్ప,ఖాజా మైనాసిన్,గడ్డ మీది ఆనంద్, దండు హన్మంతు,బల్ల ఆశన్న,తెల్ల బల్లి హన్మన్న,చిన్న మశన్న,ఆరేళ్ల హన్మన్న,నాగన్నకోడిగుడ్ల రాజు, నౌసూ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల పరిధిలోని బిజ్వా ర్ గ్రామంలో శుక్రవారం సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 373 వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని రేణుక దేవాలయం దగ్గర సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటాని పూలమాలవేసి ఘనంగా జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేష్ గౌడ్, బాలరాజ్ గౌడ్, మహేష్ గౌడ్, శ్రీనాథ్ గౌడ్, నారాయణ గౌడ్ ,సురేందర్ గౌడ్ ,నరసింహా గౌడ్ , గప్ప గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు







అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గృహలక్ష్మి పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక కట్టుదిట్టంగా చేయాలని ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి , ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, నోటరి భూముల క్రమబద్ధీకరణ, బీసి, మైనారిటీ లకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు వంటి పలు అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులతో సమీక్షిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలని అన్నారు. జిల్లాలో సంపద వనాల లక్ష్యాలు, తెలంగాణకు హరితహారం లక్ష్యాలను ఆగస్టు 26 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం జిల్లాలో 100 గొర్రెల యూనిట్లు గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గొర్రెల కొనుగోలు, లబ్ధిదారులకు పంపిణీ, గొర్రెలకు బీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సమయం తీసుకుని త్వరితగతిన పంపిణీ పూర్తి కావాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద పెండింగ్ రుసుము వసూలు ప్రణాళికాబద్ధంగా చేయాలని, రెండవ దశ జీఓ 59 కింద దరఖాస్తుల ధృవీకరణ పై శ్రద్ధ వహించి వారం రోజులలో ధృవీకరణ పూర్తి చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహన్, రెవిన్యూ కలెక్టర్ శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలి : కలెక్టర్

నవ తెలంగాణ నారాయణపేట టౌన్

అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సకాలంలో టీచర్లు కేంద్రానికి వెళ్లి బోధించాలన్నారు.త్వరలో అంగన్వాడీ టీచర్లకు ట్యాబులు అందజేయనున్నట్లు తెలిపారు.సకాలంలో విధులకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పిల్లలకు బాలామృతం పంపిణీ చేయాలని ప్రతి బుధవారం సమావేశాలు ఏర్పాటు చేసుకుని సిడిపిఓ, సూపర్వైజర్లు హాజరు కావాలన్నారు.శ్యామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గర్భిణీ



స్త్రీలలో అనీమియా నిరోధానికి టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలన్నారు.అంగన్వాడి కేంద్రాలను రెగ్యులర్గా పర్యవేక్షించాలని అన్నారు. అనంతరం ప్రీస్కూల్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిడబ్ల్యుఓ వేణుగోపాల్, సిడిపిఓలు,సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

1వ , 7వ స్థాయి సంఘ సమావేశాలు

నారాయణపేట టౌన్ :జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం లో శుక్రవారం1వ స్థాయి సంఘం (ప్రణాళిక మరియు ఆర్థిక) 7వ (నిర్మాణ పనులు) స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ కె.వనజ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షత వహించారు. చైర్పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ శాఖకు సంబంధించిన వ్యవసాయ బావుల విద్యుత్ కనెక్షన్లు మిగిలినవని ఈ నెలాఖరు లోగా పూర్తి చెయ్యాలని, గిరి వికాసం కింద వచ్చిన 136 మొత్తం దరఖాస్తులలో మంజూరైన 133 విద్యుత్ కనెక్షన్లు లో మిగిలిన 74 సెప్టెంబర్ లోపల ఇవ్వాలని ఆదేశించారు. కొత్తగా మంజూరైన మూడు 33/11కేవీ కేంద్రాలకు సంబంధించి ట్రాన్స్ఫార్మర్లు వెంటనే అమర్చాలని ఆదేశించారు.జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ వహీద్



మాట్లాడుతూ దమగ్నాపూర్, గున్ముకుల, అప్పంపల్లి, కర్ని, దోరేపల్లి ,వెంకటాపూర్ లలో పూర్తి అయిన సబ్ స్టేషన్ లను త్వరగా ప్రారంభించాలని విద్యుత్ శాఖ వారిని కోరారు. చైర్పర్సన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు 101 యూనిట్ల సబ్సిడీ గురించి విస్తృత ప్రచారం చేసి లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీని అందివ్వాలని అందుకుగాను విద్యుత్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని డిఈ ని ఆదేశించారు. 250 యూనిట్ల వరకు ఉచితం నాయి బ్రాహ్మనులకు 346 విద్యుత్ కనెక్షన్స్ అలాగే రజకులకు 899 విద్యుత్ కనెక్షన్స్ ఇచ్చామని ఎలక్ట్రిసిటీ అధికారులు తెలుపగా చైర్పర్సన్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ జిల్లా మొత్తంలో నాయి బ్రాహ్మణులు యొక్క షాపులు 346 అలాగే రజక సోదరుల ఇస్త్రీ షాపులు 899 మాత్రమే ఉన్నాయా అని వివరణ అడిగారు వెంటనే వారికి అవగాహన కల్పించి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని విస్తృతంగా లబ్ధిదారులకు కనెక్షన్స్ ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాలలోని పంచాయితీ రోడ్లు, లింక్ రోడ్లు దెబ్బతిన్నాయి అని, వాటిని సరిచెయ్యాలని తెలిపారు.సమావేశంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎం ఏ వాహిద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి రద్దు : కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ఈనెల 21న మద్యం దుకాణాలకు వేలం పాట ఉనందున సోమవారం నాడు జరిగే ప్రజావాణి రద్దు చేయ బడినదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నూతన మద్యం దుకాణాల కొరకు లక్కీ డీప్ ఉన్నందున ప్రజా వాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా లో గ్రామ మరియు మండలా ల నుండి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజలు ఎవ్వరు కూడా ప్రజావాణికి రాకూడదని కలెక్టర్ తెలిపారు.

నేడు ఓటు పై అవగాహన ర్యాలీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 19న జిల్లా కేంద్రంలో ఐ ఓట్ ఫర్ షుఉర్ అనే నినాదంతో నిర్వహించనున్న ర్యాలీ ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని పరెడ్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఓటు నమోదు, ఓటు ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు,అందరు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

అడిషనల్ కలెక్టర్ అకస్మిక తనిఖీ



గట్టు : మండల పరిధిలోని ఆలూరు మాచర్ల గొర్లఖా న్దొడ్డి సల్కాపురం గంగిమాన్ దొడ్డి గ్రామాలలోని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ అపూర్వ చాహల్ సుడిగాల పర్యటన పర్యటించారు మాచర్ల గ్రామంలోని మన ఊరి మనబడి ప్రణాళిక భాగంగా పాఠశాలలుగా నూతన నూతనంగా నిర్మిస్తున్న నల్లాలను పరిశీలించారు. అక్కడున్న ఎంపిటిసి తో మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు అనంతరం ప్రాథమిక పాఠశాల వెనుక భాగాన పరిశీలించారు అదేవిధంగా పాఠశాల ఆవరణంలోనే ఉన్న నర్సరని పరిశీలించారు ఈ నర్సరీని ఎక్కడెక్కడ మొక్కలు నాటారు. అక్కడున్న ఏపీవో ఫిల్ అసిస్టెంట్ను అడిగి తెలుసుకున్నారు, అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలోని సర్పంచుతో సమావేశం ఏర్పాటు చేసి మన ఊరి మనబడి ప్రణాళికలో 53 లక్షలు మంజూరైన వాటిని త్వరగా పనులు ప్రారంభించాలని సర్పంచ్ సిద్ధి రామప్పకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహులు తెలిపారు. అలా నాటక పోతే ఇతర వ్యక్తులు ఖాళీ ప్రదేశాలు ఉంటే ఆక్రమించుకుంటారని వారికి తెలియజేశారు అనంతరం సల్కాపురం గ్రామంలో అక్కడ పాఠశాలను గ్రామాన్ని సందర్శించారు అక్కడ పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు అనంతరం గ్రామస్తులు కలెక్టర్ తో మాట్లాడుతూ గ్రామంలోని మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా రావడం లేదని తెలిపారు. అక్కడున్న ఉపాధ్యాయుడుతో మాట్లాడుతూ ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు రోజు ఎంతమంది వస్తున్నారు? ఎంతమంది ఆబ్జెక్ట్ అయితున్నారని తెలియజేశారు ఆయనతోపాటు ఎంపీపీ విజయకుమార్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ,డిఆర్డిఏ శ్యాంసుందర్, ఎంపీడీవో చెన్నయ్య ,మండల అధికారులు పాల్గొన్నారు.